క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అమర్తలూరు(వేమూరు): వేమూరు 33 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా అమర్తలూరు మండలంలోని అమర్తలూరు 33/11 కేవీ సబ్ స్టేషన్, మూల్పూరు 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అమర్తలూరు ఇన్‌చార్జి ఏఈ దోనేపూడి అర్జునరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

పంచాయతీరాజ్‌లో పని చేయటం అదృష్టం

ఎస్ఈ వేణుగోపాల్‌రెడ్డి



బాపట్ల అర్బన్: పంచాయతీరాజ్ శాఖలో మూడు దశాబ్దాలుగా పని చేయటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పంచాయతీరాజ్ ఎస్ఈ ఇ.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఈగా ఉద్యోగ విరమణ చేపట్టిన సందర్భంగా బాపట్లలోని గౌతమ్‌గ్రాండ్‌లో సన్మాన సభ మంగళవారం జరిగింది. ఎస్ఈ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధాలు కొనసాగించే శాఖలో వివిధ హోదాల్లో పని చేయటం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించినప్పుడు ఉత్సాహంగా ముందుకుపోయానని గుర్తు చేసుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డి, పద్మావతి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో డీఈ ఆదినారాయణ, వెంకటేశ్వరెడ్డి, రాజన్‌బాబు, ఏఈలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

చందోలు(కర్లపాలెం): యూరియా అక్రమంగా నిల్వ చేసినా, అదనపు ధరలకు విక్రయించినా చట్ట ప్రకారం షాపు యజమానులపై కేసులు నమోదు చేస్తామని చందోలు ఎస్ఐ ఎంవీ శివకుమార్ యాదవ్ చెప్పారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు ఎస్ఐ శివకుమార్ యాదవ్ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో ఎస్ఐ స్టాకు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారు



బాపట్ల: విధి నిర్వహణలో కె.వెంకటరమణ వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్‌లోని భూ సేకరణ విభాగం పర్యవేక్షకులుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వరప్రసాదరావు సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అనంతరం వరప్రసాదరావు, కృష్ణకుమారి దంపతులను కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఘనంగా సన్మానించారు. 43 సంవత్సరాలపాటు సేవలు అందించి, ఉన్నతమైన వ్యక్తిత్వంతో ప్రసాదరావు మంచి పేరు తెచ్చుకున్నారని కలెక్టర్ చెప్పారు. ఉద్యోగ విరమణ సహజమైనదని, మానవతా విలువలతో బాధ్యతగా పనిచేయడం ముఖ్యం అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మంచి సేవలందించారని, అదేవిధంగా కుటుంబానికి ప్రాధాన్యతనిచ్చారని వివరించారు. విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్, బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత వైఎస్సార్: గంటా



బాపట్ల అర్బన్: ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పీసీసీ సెక్రటరీ గంటా అంజిబాబు పేర్కొన్నారు. కర్లపాలెంరోడ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ పేదలందరికీ నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని ఆరోగ్య శ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శీలం సాగర్ బక్కా రోశయ్య, రవి, శంకర్‌రెడ్డి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.



పిట్టలవానిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



నగరంలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు



రేపల్లెలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ రేపల్లె కన్వీనర్ శేషగిరిరావు



రేపల్లె బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అడవులదీవిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాంబాబు, నాయకులు

పేదల పెన్నిధి..సంక్షేమ సారథి.. వైఎస్సార్

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు
- వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు
- పలు సేవా కార్యక్రమాలు, అన్నదానాలు

కర్లపాలెం: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తన పరిపాలనా కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల పెన్నిధిగా పేరుగాంచారని వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కర్లపాలెం సెంటర్‌లోని వైఎస్సార్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కర్లపాలెంలోని వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌లో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అట్ల నాగేశ్వరరెడ్డి, చింతాయపాలెం సొసైటీ మాజీ చైర్మన్ మరకా పెదవెంకటేశ్వర్లు, సర్పంచి దబ్బకూటి ఏడుకొండలు, ఎంపీటీసీ షేక్ ఆసిఫ్ అలీ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అమీర్‌బేగ్, నాయకులు సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, సలగల ధర్మేంద్ర, పులుగు మునిరెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, పందరబోయిన శ్రీనివాసరావు, దొంతిబోయిన జయభారత్‌రెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే పర్వేజ్, ఎస్‌కే షంషీర్, ఇమ్రాన్, మనోహర్, మల్లెల పోలు, రామరాజు, మురళీకృష్ణారెడ్డి, యారం బాబూరావు, సుభానీ తదితరులు ఉన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ ఆశయాలు ఆదర్శం

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆశయాలు ఆదర్శవంతమైనవని వైఎస్సార్‌సీపీ పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి చెప్పారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు అహ్మద్ హుస్సేన్, మండల యూత్ విభాగం అధ్యక్షుడు షేక్ మౌలాలీ, నాయకులు బొలగాని సుబ్బారావు, బ్రహ్మారెడ్డి, మురళీకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, మధుసూదనరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తూమాటి సుబ్బారావు, గణపతిరెడ్డి, బసవపున్నారెడ్డి, దండు రవీంద్ర తదితరులు ఉన్నారు.

ఘనంగా మహానేత వైఎస్సార్ వర్ధంతి

నగరం: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని మండల కన్వీనర్ ఇంకోల్లు రామకృష్ణ అన్నారు. మహనేత వైఎస్సార్ వర్ధంతిని మంగళవారం నగరంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మహానేత విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు యార్లగడ్డ మదన్‌మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి లుక్కా బాపనయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.కోటేశ్వరరావు నియోజకవర్గ బీసీ సెల్, యువజన, రైతు విభాగం అధ్యక్షులు పాగోలు వెంకటేశ్వరావు, డి.కొండలరెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు ఖాదర్‌వలి, బాబురావు, గణపతిరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కర్లపాలెం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

దివ్యాంగుడికి ప్రేమగా...



దివ్యాంగుడు జానీబేగ్‌ను పలకరిస్తున్న వరికూటి

భట్టిప్రోలు: వైఎస్సార్ ప్రవేశపెట్టిన 108, 104, ఆరోగ్యశ్రీ పథకాలు పేదలకు భరోసా ఇచ్చాయని వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భట్టిప్రోలు రైల్వేగేట్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు వైఎస్సార్ అభిమాని అసమ్ జానీబేగ్‌ను ఆయన ప్రేమగా పలకరించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు ఆ దివ్యాంగుడైన అభిమాని జానీబేగ్‌ను పలకరించి కుశల ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నేతలు నివాళులర్పించారు.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వైఎస్సార్

రేపల్లె: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్‌కు నివాళులర్పించి ఆయనను గుర్తు చేసుకున్నారు. రేపల్లె పట్టణం, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రేపల్లెలో...

సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందించి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ రేపల్లె పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు అన్నారు. మహానేత వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి, స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు, నాయకులు చదలవాడ శ్రీనివాసరావు, కేవీ కృష్ణారెడ్డి, చిమటా బాలాజీ, వీసం నాగలక్ష్మి, కాటూరు శివనాగబాబు, యార్లగడ్డ మదన్‌మోహన్, లియాఖత్ భాషా, ఖుద్దూష్, పట్టెం శ్రీనివాసరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో...

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని అడవులదీవి గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యార్లగడ్డ రమేష్, వీరంకి రమణ, పెనుమూడి నరేష్, తోట గోపాలకృష్ణ, వీరంకి అంకయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అమర్తలూరులో...

అమర్తలూరు(వేమూరు): వైఎస్సార్ సంక్షేమ రథసారథి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. అమర్తలూరు మండలంలోని మూల్పూరు గ్రామంలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ మరణించి ఎన్నేళ్లయినా ఆయనను మరవలేమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ హిమాం హుస్సేన్ తెలిపారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో మూల్పూరు సాగర్, గ్రామ కన్వీనర్ చిన బసవయ్య, మండల ఉపాధ్యక్షుడు బి.కిషోర్, మక్కెన కోటేశ్వరరావు సుబ్బారావు, గ్రామ అధ్యక్షుడు అంబటి రామోహనరావు, పోతర్లంక సురేష్, కట్టుపల్లి రాంబాబు, కొండమూతి భాస్కరరావు, చిలుమూరు పోలేరరావు, దేవదాసు, వెంకయ్య, దానియేలు, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

వేమూరులో...

వేమూరు: వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి పార్టీ నాయకుడిపై ఉందని మండల అధ్యక్షుడు దాది సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వరికూటి గౌతంబాబు, కోగంటి లవకుమార్, గుమ్మడి దానియేలు, బొల్లిశెట్టి ప్రభాకరావు, దున్నా మేరీసుబాబు, వేమూరు రాజశేఖర్, ఎలిచర్ల దేవదానం, బాలిక శిమన్నారాయణ, కుంపటి దావీదు, అమర్తలూరు వెంకయ్య, తలతోటి జిగిన్‌బాబు, బొల్లెదు గోపి, తలతోటి సురేష్, తలతోటి ఉదయ్, సందీప్, కట్టుపల్లి రవీంద్ర, జంపని అధ్యక్షుడు షేక్ బుజ్జి, జంపని పురుషోత్తం, షేక్ బాజీ, తాడిశెట్టి నరసింహారావు, చదువుల వెంకయ్య, చుండూరు వెంకయ్య, ఏడుకొండలు, అంకమ్మరావు, పఠాన్ అలీఖాన్, పఠాన్ ఉస్మాన్‌ఖాన్, గొరికపూడి అశోక్, అలపర్తి రవి, ఆలపాటి ధనంజరావు, ఈపూరు బాబురావు, తిరుమలరావు, జంపని శాంతరావు, వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు దాది సుబ్బారావు, ఎంపీటీసీ దాది రజిని, గ్రామ అధ్యక్షుడు దాసరి పోతురాజు, మాజీ ఎంపీటీసీ దాసరి మోహనరావు, శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్లలో...

బాపట్ల: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం క్షీరాభిషేకాలు, అన్నదానాలు, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మహానేత చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి గుండెచప్పుడు మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 23వ వార్డులో మహానేత విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాయుడు జాలిరామిరెడ్డి, మున్నం శేషారెడ్డి, మోరబోయిన ప్రసాదరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, వెంకట నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- బాపట్ల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, కోకి రాఘవరెడ్డి, కోటా వెంకటేశ్వరరెడ్డి, జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.
- మహానేత వర్ధంతి సందర్భంగా పాండురంగాపురంలో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరెడ్డి, కె.అంకిరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, ఎస్.స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- పట్టణంలోని కర్లపాలెం రోడ్డులో మహానేత విగ్రహానికి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య, ప్యాడిసన్‌పేటలో జిల్లా నాయకులు ఇనగలూరి మాల్యాద్రి క్షీరాభిషేకం చేసి నివాళి అర్పించారు. మన్నెం పాపారావు, మిక్కిలి ప్రసాదరావు, యారం శేఖర్‌బాబు, జిలకర్ర ఉమాచంద్ర, నన్నం వెంకటేశ్వర్లు, పుసులూరి వీర రాజశేఖర్, సోములు దుగ్గిపోగు, తాళ్ళూరు కోటయ్య తదితరులు ఉన్నారు. కంకటపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గవిని కృష్ణమూర్తి, కోకి రాఘవరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కాకి సుశీల, కోటయ్య యర్రా రవి, శేషయ్య, కారుమంచి ప్రభాకరరావు, రహీ, దాసు,చెంచయ్య,పిన్నిబోయిన ప్రసాద్, కరిముల్లా తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

చుండూరు(వేమూరు): మహానేత వైఎస్సార్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మంగళవారం చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో గ్రామానికి చెందిన బొట్రా శివనాగిరెడ్డి వైఎస్సార్‌పై అభిమానంతో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అందించిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అశోక్‌బాబు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దాట్ల మోహన్ రెడ్డి, గాదె శివరామకృష్ణ రెడ్డి, చిడేపూడి సాంబ రెడ్డి, పందిపాటి ఏసు, అమర్తలూరు ప్రవీణ్, పందిపాటి వెంకయ్య, దాట్ల వీరమ్మ, పంచాయతీ బోర్డు మెంబర్లు నూతలపాటి శ్రీను, జూపల్లి బాలయ్య, రాపర్ల సుబ్బయ్య, దిండ్ల కిరణ్, భూసాల మహేష్, దాట్ల రవీంద్ర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ అంటే ఒక నమ్మకం.. ఒక భరోసా

వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్



మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న డాక్టర్ గణేష్

చెరుకుపల్లి: దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే ఒక నమ్మకం .. ఒక భరోసా అని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం గుళ్ళపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచాయని గుర్తుచేశారు. ముఖ్యంగా ఆయన ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బడుగు బలహీన వర్గాల జీవితాలనే మార్చివేశాయన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ దుండి వెంకట రామిరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి చౌటూరి రమేష్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుళ్ళపల్లిలో కాటూరు కృష్ణయ్య బ్రదర్స్ ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి ఎంపీటీసీలు దేవరపల్లి అమరేంద్ర, కాటూరు విజయనిర్మలకృష్ణయ్య, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ ఉల్లంగుంట శ్రీరామమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో నడిపల్లి సర్పంచ్ ఏమినేని సుబ్బారావు, నాయకులు అక్కల నాంచారరెడ్డి, లంకా భాస్కర్‌రెడ్డి, కొత్తపల్లి సుబ్బయ్య, రాంబాబు రెడ్డి, పులిగడ్డ శ్రీనివాసరావు, కాటూరి సుబ్రహ్మణ్యం, వాసు, మంత్రయ్య, జాలాది ఇస్సాకు, వంగర వెంకటేశ్వరరావు, తుమ్మ రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి



జువ్వలపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొల్లూరు: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మంగళవారం కొల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి, మండలంలోని జువ్వలపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎన్నో కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని సాధించి ఉన్నత స్థాయిలో నిలిచాయన్నారు. జువ్వలపాలెంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుగ్గున మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, బావిరెడ్డి వెంకట్రామయ్య, పాలిమట్ల ఆనంద్‌కిశోర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పెరికల పద్మారావు, బిట్రగుంట సత్యనారాయణ, జి.పవన్, నూతలపాటి వెంకటేశ్వరరావు, వెలివల రామకృష్ణ, కూరేటి కోటేశ్వరరావు, కూచిపూడి మోషే, కటివరపు సోమయ్య, జేసుదాసు, గాజుల శ్రీనివాసరావు, దేవదాస్‌నాయక్, పిల్లి బుజ్జి, తోట బ్రహ్మేశ్వరరావు, కనపర్తి మోహన్ రావు గాజుల శ్రీనివాసరావు, చిల్లా సత్యనారాయణ, సర్పంచి భూపతి కిశోర్, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ పెరికల పద్మారావు, ఎంపీటీసీ సభ్యుడు జి.రామారావు పాల్గొన్నారు.



పాండురంగాపురంలో...



ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు



వేమూరు మండలంపెరవలి గ్రామంలో



నల్లూరుపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చెరుకుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ వెంకట రామిరెడ్డి



మూల్పూరులో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు



వేమూరు బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



కొల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు తదితరులు



వలివేరులో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన వరికూటి అశోక్‌బాబు



భట్టిప్రోలు మండలం పల్లెకోనలో...



భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో...